క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హుడాకాంప్లెక్స్: సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఆదివారం పలు పాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని సరూర్‌నగర్ డివిజినల్ ఇంజినీర్ ఫర్హత్‌అలీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ డీర్‌పార్కు ఫీడర్ పరిధి ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు. 11కేవీ ఆటో నగర్ పారిశ్రామికవాడ పరిధిలో మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేయబడుతుందని, విని యోగదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

అనాథ ఆశ్రమంలో అన్నదానం



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

మహేశ్వరం: చిన్నతూఫ్ర గ్రామ బీజేపీ అధ్యక్షుడు సంకటి నాగరాజు ముదిరాజ్ జన్మదినం సందర్భంగా నాదర్‌గుల్ మాతృదేవోభవ అనాథ ఆశ్రమంలో సుమారు 150 మంది అనాథలకు శనివారం అన్నదానం చేశారు. సామాజిక సేవే లక్ష్యంగా తాను పని చేస్తానని స్పష్టం చేశారు. గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.

యూత్ కాంగ్రెస్ బాచుపల్లి కమిటీ ఎన్నిక



నూతన కమిటీకి నియామకపత్రం అందిస్తున్న నాయకులు

కందుకూరు: యూత్ కాంగ్రెస్ బాచుపల్లి గ్రామ కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడు చెవులపల్లి కృష్ణ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు సొడపు వెంకటేశ్‌గౌడ్ కమిటీని ఎన్నుకొని ప్రకటించారు. గ్రామ అధ్యక్షుడిగా పగడాల సుధాకర్, ఉపాధ్యక్షులుగా దేవేందర్‌గౌడ్, కందుకూరి మహేశ్, ప్రధాన కార్యదర్శులుగా మద్దెల శశి, పగడాల భాస్కర్, సోషల్ మీడియా ఇన్‌చార్జిగా కత్తుల నరేందర్‌ను నియమించారు. కార్యక్రమంలో నాయకులు జగదీష్, కుమార్, వెంకటేష్, రాజశేఖర్, యుగంధర్‌రెడ్డి, విజయ్, నవీన్‌గౌడ్, మాధవి, పయాజ్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీశైలం, హరీశ్‌గౌడ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడ పద్మావతి కాలనీలో శనివారం సీసీరోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకుడు గుర్రం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. పద్మావతి కాలనీలో రోడ్డు సౌకర్యం సరిగా లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని గుర్తుచేశారు. సీసీరోడ్డుకు మోక్షం కల్పించాలని మాజీ మేయర్ చిగురింత పారిజాతనర్సింహారెడ్డికి విన్నవించుకోగా.. అధికారులను ఆమె సంప్రదించి నిధులు మంజూరు చేయించారని తెలిపారు. అనంతరం పనులు ప్రారంభించినందుకు కాలనీవాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మాజీ మేయర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, గడ్డం లింగారెడ్డి, గొరిగే ఐల మ్మ, మోతిలాల్ నాయక్, కాలనీ అధ్యక్షుడు ఎస్.రాజేశ్, కాలనీవాసులు వై.విజయ్‌కుమా ర్, క్రాంతిగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్‌గౌడ్ ఉన్నారు.

గుర్తింపు కార్డులు తీసుకోవాలి



సమావేశంలో పాల్గొన్న చిలుక నర్సింహారెడ్డి

చాదర్‌ఘాట్: హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో పనిచేస్తున్న హమాలీలు, చాట్ కార్మికులు గుర్తింపు కార్డులు తీసుకోవాలని హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ ఎస్‌జీఎస్ చిలుక నర్సింహారెడ్డి పేర్కొన్నారు. శనివారం మార్కెట్ కార్యాలయంలో కార్మికులతో సమావేశమయ్యారు. గుర్తింపు కార్డులతో ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందవచ్చని మార్కెట్‌లో 542 మంది చాట్, హమాలీలు పని చేస్తున్నారన్నారు. రైతులు గుర్తుపట్టేలా డ్రెస్‌కోడ్‌కు ఆర్డర్ ఇచ్చామన్నారు. ఈ నెల 30వ తేదీ లోపు ఎస్‌జీఎస్ కార్యాలయంలో సంప్రదించి గుర్తింపు కార్డులు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో గ్రేడ్–3 సెక్రటరీ పుష్ప, సూపర్‌వైజర్ పవన్ పాల్గొన్నారు.



యూనియన్ బ్యాంకు ముందు..



దిల్‌సుఖ్‌నగర్ శిల్పి రెస్టారెంటు ఎదుట ఇలా..

సర్వీస్ రోడ్డు.. ఆక్రమణల జోరు

- వ్యాపారాలతో కుంచించుకుపోతున్న వైనం
- రాకపోకలకు ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు



ఆక్రమణలతో దిల్‌సుఖ్‌నగర్ మెట్రో స్టేషన్ వద్ద ప్రయాణికులు దిగే ప్రాంతం

చైతన్యపురి: సర్వీస్ రోడ్లను చిరువ్యాపారులు, తోపుడు బండ్లు ఆక్రమించుకోవటంతో కుంచించుకుపోయి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని బాటసారులు వాపోతున్నారు. గడ్డిఅన్నారం డివిజన్ దిల్‌సుఖ్‌నగర్ రాజీవ్‌చౌక్ నుంచి సాయిబాబా ఆలయం వరకు ఉన్న సర్వీస్ రోడ్డంతా ఆక్రమణలతో కుంచించుకుపోయింది. జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ఈ సర్వీస్‌లో ఓ పక్క దుకాణాదారులు 10 అడుగులు ఆక్రమించుకోగా మరోపక్క తోపుడు బండ్ల చిరువ్యాపారులు రోడ్డుపైకి వచ్చి వ్యాపారాలు కొనసాగిస్తుండటంతో కనీసం నడవడానికి కూడా దారి లేకుండా పోతోంది. లలితానగర్, పీఅండ్‌టీ కాలనీ, సాయిబాబా ఆలయం ̂ఏపరిసర కాలనీల్లోకి వెళ్లాలంటే సర్వీస్ రోడ్డు ఆక్రమణలు, అక్రమ పార్కింగ్‌తో అవస్థలు పడాల్సిన పరిస్థితి నెలకొంది.దిల్‌సుఖ్‌నగర్ మెట్రో స్టేషన్ వద్ద ద్విచక్రవాహనాల పార్కింగ్ ఏరియా కూడా ఈ సర్వీస్ రోడ్డు లోనే ఉండటం పరిస్థితి మరింత దారుణంగా ఉందంటున్నారు.

రోడ్డంతా వ్యాపార సామగ్రి..

రాజీవ్‌చౌక్ నుంచి వెంకటాద్రి థియేటర్ దారిలోని సర్వీస్ రోడ్డు పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఉన్న రోడ్డు వెడల్పు తక్కువ ఉండటం దుకాణాదారుల ఆక్రమణలతో పాటు చిరువ్యాపారులు ఆక్రమణతో నడిచే దారికూడా లేకుండా మారింది. ఇక్కడ ఉన్న యూనియన్ బ్యాంకుకు వచ్చే ఖాతాదారులు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దిల్‌సుఖ్‌నగర్ మెట్రో స్టేషన్ కోణార్క్ థియేటర్ వైపు దిగే ప్రయాణికులు ఆక్రమణలతో నానా కష్టాలు పడుతున్నారు. చుట్టూ చిరువ్యాపారులు ఆక్రమించుకోవటంతో స్టేషన్ దిగి కాలనీల్లోకి వెళ్లాలంటే నానా అవస్థలు పడుతున్నామని వాపోతున్నారు.

అధికారులు, ట్రాఫిక్ పోలీసుల మౌనం..

సర్వీస్ రోడ్డు ఆక్రమణలకు గురి కావటంతో సాయంకాలం వేళల్లో కనీసం నడిచేందుకు కూడా వీలులేని పరిస్థితి నెలకొంది. కాలనీలలోకి వెళ్లే కార్లు, ద్విచక్రవాహనాలు కూడా ఈదారి గుండానే పోవాల్సి ఉంది. రద్దీ ఉండే సమయాల్లో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచి పోయి తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి.ఫుట్‌పాత్‌ను ఆక్రమించుకోవటమే కాక కొందరు సర్వీస్ రోడ్డుపైనే తమ సామగ్రి పెట్టుకుని వ్యాపారాలు కొనసాగించటంతో సమస్య మరింత జటిలమవుతోంది. ఇంతా జరుగుతున్నా సంబంధిత అధికారులు, ట్రాఫిక్ పోలీసులు స్పందించకపోవడంపై అనుమానాలకు దారి తీస్తోంది.

తవ్వారు.. మరమ్మతులు మరిచారు



మణికంఠకాలనీ వీధిలో చేరిన మురుగునీరు

మీర్‌పేట: అభివృద్ధి పనుల పేరిట రోడ్డు తవ్వి, మరమ్మతులు చేయకుండా అలాగే వదిలేశారని స్థానికులు తెలిపారు. దీంతో ఇబ్బంది పడుతున్నామని పేర్కొన్నారు. మీర్‌పేట కార్పొరేషన్ పరిధి మణికంఠకాలనీలో ఇటీవల భూగర్భ డ్రైనేజీ లైన్ కోసం రోడ్డును తవ్వారు. పనులు పూర్తయ్యాక తిరిగి రోడ్డుకు మరమ్మతులు చేయాల్సిన సదరు కాంట్రాక్టర్.. యధావిధిగా మట్టితో పూడ్చి చేతులు దులుపుకొన్నాడని ఆరోపిస్తున్నారు. దీంతో కురిసిన వర్షానికి వరదనీరు, డ్రైనేజీ నుంచి లీకవుతున్న మురుగునీరంతా ఇళ్ల ముందు చేరుతోందని కాలనీవాసులు వాపోతున్నారు. కొన్ని రోజులుగా మురుగు వీధిలోనే నిల్వ ఉండడంతో దుర్వాసనతో పాటు దోమలు విజృంభిస్తున్నాయని, వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని కార్పొరేషన్ అధికారులు సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

భూ సమస్యను పరిష్కరిస్తా



మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్‌తో మాట్లాడుతున్న దళిత రైతులు

మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్

తుక్కుగూడ: కొంగర ఖుర్దు దళిత రైతుల భూ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కేఎల్లార్ పేర్కొన్నారు. శనివారం మున్సిపాలిటీలోని పార్టీ కార్యాలయంలో రావిర్యాల దళిత రైతులు ఆయనను కలిశారు. కొంగర ఖుర్దు ఏ రెవెన్యూ సర్వే నంబర్ 73లోని 43 ఎకరాల భూమిని కొన్నేళ్లుగా సాగు చేస్తూ, జీవనోపాధి పొందుతున్నామని పేర్కొన్నారు. ఇటీవల తెలంగాణ హౌసింగ్ బోర్డు అధికారులు.. మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తమ భూములను స్వాధీనం చేసుకోవడానికి వచ్చారని రైతులు వివరించారు. ఈ సందర్భంగా కేఎల్లార్ మాట్లాడారు. ఈ రైతుల సమస్యను మంత్రి శ్రీధర్‌బాబు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న కృష్ణారెడ్డి, నాయకులు

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.కృష్ణనాయక్

కందుకూరు: కాంగ్రెస్‌తోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమవుతుందని మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.కృష్ణనాయక్, పీసీసీ ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బొక్క జంగారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నేదునూరులో గల జిల్లా పరిషత్ పాఠశాలకు వెళ్లే మార్గంలో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.9 లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులను వారు ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పి.యాదిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్‌లు జి.ప్రభాకర్‌రెడ్డి, బి.శ్రీనివాస్, కాంగ్రెస్ మండల కో–ఆర్డినేటర్ ఎండీ అఫ్జల్‌బేగ్, యూత్ అధ్యక్షుడు ఎస్.వెంకటేశ్‌గౌడ్, నాయకులు ఐ.రాకేశ్‌గౌడ్, దర్శన్, కె.వెంకటేశ్, బి.సురేష్, ఎన్.నాగరాజు, కృష్ణ, కుమార్, ఎ.నర్సింహ, కుమార్, బాబు, రాములు, పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

జీహెచ్‌ఎంసీ అదనపు కమిషనర్



మొక్కలు నాటి నీరు పోస్తున్న జీహెచ్‌ఎంసీ అదనపు కమిషనర్ సుభద్రాదేవి

బడంగ్‌పేట్: వరల్డ్ ఎన్విరాన్‌మెంట్ డే, ఫాదర్స్ డేను పురస్కరించుకొని తుంకుంట పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్‌లో శనివారం వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీహెచ్‌ఎంసీ అర్బన్ బయోడైవర్సిటీ వింగ్ అదనపు కమిషనర్ వీవీఎల్.సుబద్రాదేవి హాజరయ్యారు. స్కూల్ ప్రాంగణంలో మొక్కలు నాటిన అనంతరం ఆమె మాట్లాడుతూ.. పట్టణ ప్రాంతాల్లో పచ్చదనం పెంచాల్సిన అత్యవసరం ఉందన్నారు. కాంక్రీట్ జంగిల్‌లో పచ్చదనాన్ని, చల్లని నీడనిచ్చే చెట్లను కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు మొక్కలు నాటి సంరక్షించేలా ప్రోత్సహించాలన్నారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ విజయలక్ష్మీసాగర్, ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, సీఈఓ మల్క యశస్వి, డైరెక్టర్ కార్తీక్ పాల్గొన్నారు.

సీఎంను కలిసిన ఆలయ పాలక సభ్యులు

చంపాపేట: చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్ శ్రీధ్యానాంజనేయ స్వామివారి ఆలయ నూతనంగా ఎంపికైన పాలక మండలి సభ్యులు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్, ఆలయ ఈఓ లావణ్య ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సీఎం రేవంత్‌రెడ్డిని వేద మంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి మాజీ చైర్మన్ నల్లా రఘుమారెడ్డి, అర్చకులు అంబా ప్రసాద్‌శర్మ, సంతోష్‌శర్మ, ఆలయ పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

పేదల కల సాకారం

- అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు
- కాంగ్రెస్ నాయకులు

కడ్తాల్: పేద ప్రజల సొంతింటి కలను ప్రభుత్వం సాకారం చేస్తుందని ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ అన్నారు. అర్హులెవరూ ఆందోళన చెందవద్దని, విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తుందని తెలిపారు. శనివారం వారు స్థానిక నాయకులతో కలిసి మండల పరిధి చరికొండ గ్రామంలో పర్యటించారు. పలువురు లబ్ధిదారుల ఇంటి నిర్మాణ పనులను పరిశీలించి మాట్లాడారు. నియోజకవర్గంలో పేదలకు ఇళ్లు నిర్మించి ఇచ్చేందుకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ పాలనలో మండలంలో ఎవరికీ ఇళ్లు ఇవ్వలేదని, డబుల్ రూం పేరిట ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. నాడు వారు చేయని పనులు, నేడు కాంగ్రెస్ చేస్తుంటే.. ఓర్వలేని ఆ పార్టీ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాములుగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్, గ్రామ అధ్యక్షుడు మహేందర్, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

మలక్‌పేట: డివిజన్ అభివృద్ధిలో రాజీపడే ప్రసక్తిలేదని మూసారంబాగ్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి అన్నారు. వాటర్ ట్యాంక్ నుంచి రేషన్ దుకాణం వరకు రూ.21 లక్షల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను శనివారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. అంతర్గత రోడ్లపై దృష్టి సారించామని సమస్యలు పరిష్కరించడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. సకాలంలో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నందు, బాబురావు,సురేందర్, ఆండాళ్, సంపత్, అశోక్, స్వామి, దేవేందర్, నవీన్ పాల్గొన్నారు.

విరబూసిన బ్రహ్మకమలం



హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని వనస్థలిపురం హుడా సాయి నగర్ కాలనీలో సూదం పద్మసాగర్ ఇంటిలో శనివారం రెండు బ్రహ్మకమలాలు విరబూసాయి. ఈ సందర్భంగా పద్మసాగర్ మాట్లాడుతూ.. ప్రతిఏటా తమ ఇంటిలో దాదాపు ఆరు బ్రహ్మకమలాలు పూస్తాయన్నారు.

–వనస్థలిపురం

నిధుల మంజూరుకు వినతి

హస్తినాపురం: డివిజన్ పరిధిలోని సమస్యల పరిష్కారం, అభివృద్ధికి నిధులను మంజూరు చేయాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్‌కు హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాతానాయక్ కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో మంజూరైన అభివృద్ధి పనులను సత్వరమే ప్రారంభించేలా ఆదేశాలు జారీ చేయాలని కమిషనర్‌ను కోరారు.

నేడు యూనివర్సల్ మీడియేషన్ సెంటర్ ప్రారంభం

మలక్‌పేట: ఫ్రెండ్లీ ఎన్విరాన్‌మెంట్ ఫర్ ద డిసెబుల్డ్ (ఫెడ్) ఆధ్వర్యంలో అక్బర్‌బాగ్ లూయిస్ బ్రెయిలీ పార్కు ఆవరణలో సుప్రీంకోర్టు, తెలంగాణ హైకోర్టు మార్గదర్శకాల ప్రకారం, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ సలహాతో 'యూనివర్సల్ మీడియేషన్ సెంటర్' ప్రారంభిస్తున్నట్లు చైర్మన్ గంగారామ్, ప్రధాన కార్యదర్శి చెరుకు నాగభూషణం ఓ ప్రకటనలో తెలిపారు. ఆదివారం సాయంత్రం 4 గంటలకు హైకోర్టు న్యాయమూర్తి చేతుల మీదుగా ప్రారంభిస్తారన్నారు. నిరుపేదలు, వికలాంగులు, వృద్ధులు, మహిళలు న్యాయ సలహా పొందుటకు ఉచితంగా ఇరుపక్షాలను మధ్యవర్తిత్వం ద్వారా రాజీపరిచి సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేయడమే సెంటర్ ఉద్దేశం అన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

లింగోజిగూడ: నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తానని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. నాగోలు డివిజన్ పరిధిలోని శ్రీసాయి నగర్ ఓనర్స్ అసోసియేషన్ భవనంలో శనివారం డివిజన్ పరిధిలోని పలు కాలనీలవాసులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పలు కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు పలు సమస్యలను ఎమ్మెలే దృష్టికి తీసుకొచ్చారు.కాలనీలలో డ్రైనేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని పలు కాలనీలలో నూతన పైప్‌లైన్ వేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.రాత్రి సమయలలో రోడ్లపై కొందరు గంజాయి తాగుతూ ఇబ్బందులుకు గురి చేస్తున్నారని పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. తన దృష్టికి తసుకొచ్చిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని రాత్రి సమయలలో గస్తీ పెంచేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.అలాగే అవసరం ఉన్న ప్రతి కాలనీలో నూతన డ్రైనేజీ, తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి, శ్యామ్ సుందర్, యుగందర్, రవీందర్, శ్రీనివాస్ చార్యులు, గోపాల్, శ్రీనివాస్‌రావు, సుధీర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

అర్హులకు ఉపకరణాలు

చాదర్‌ఘాట్: ఈ నెల చివరి వరకు అర్హులైన దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేస్తామని వికలాంగుల సంక్షేమ శాఖ డెరెక్టర్ బి.శైలజ తెలిపారు. శనివారము ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి 7920 మందికి ఉపకరణాలు పంపిణీ చేయనున్నామన్నారు. ఈ నెల 18వ తేదీ వరకు వచ్చిన దరఖాస్తులను మండల, జిల్లా స్థాయిలో పరిశీలించి అర్హులను ఎంపిక చేస్తామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో విద్యార్థులకు మేలు జరిగేలా మోటారు వాహనాలతో పాటు, ల్యాప్‌టాప్‌లు అందజేస్తామన్నారు. 40 శాతానికి పైగా వైకల్యం ఉన్నవారు అర్హులన్నారు.

గౌరవనీయ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి న్యాయస్థానం : ఇబ్రహీంపట్నం
O.S.No. 202 of 2024
&
I.A.No. 693 of 2024

దిగువ వారి మధ్య :
ఎండి. మతీన్ ఉద్దీన్ సిద్దిఖీ ...వాది
మరియు
1. ఈదర్‌పల్లి శ్రీనివాస్‌రెడ్డి తండ్రి సుబ్బారెడ్డి, వయస్సు సుమారు 60 సంవత్సరాలు, వృత్తి : వ్యాపారం, నివాసం: 2-79/17, కొత్తగూడ, కందుకూర్ గ్రామం మరియు మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ. 2. జర్పుల రమేష్ తండ్రి దేవ్లా, వయస్సు సుమారు 38 సంవత్సరాలు, వృత్తి : గృహస్తుడు, నివాసం: ఇ.నం. 2-52, పెద్దమ్మ తండా, దాసర్లపల్లి గ్రామం, ముచ్చెర్ల, కందుకూర్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ. 3. ఈదర్‌పల్లి వాణి భర్త ఈదర్‌పల్లి శ్రీనివాస్‌రెడ్డి, వయస్సు సుమారు 45 సంవత్సరాలు, వృత్తి : గృహిణి, నివాసం:2-79/17, కొత్తగూడ, కందుకూర్ గ్రామం మరియు మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ. ... ప్రతివాదులు
దిగువ వారికి,
(ప్రతివాదులు నం. 1, 2, 3)
ప్రకటన
పై సదరు పిటిషన్‌దారు గౌరవనీయ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి న్యాయస్థానం, ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి సమక్షంలో మీపై నిర్దిష్ట అమలు కొరకు పై దావా దాఖలు చేశారని మరియు సదరు పిటిషన్ షెడ్యూలు ఆస్తిని మూడవ పార్టీకి అన్యాక్రాంతం చేయుట నుండి లేదా పిటిషన్ షెడ్యూల్ ఆస్తిపై ఏదైనా తాకట్టు రుణభారం లేదా మార్పు కల్పించుట నుండి ప్రత్యర్థిని నిరోధిస్తూ పిటిషన్ దాఖలైన వాదికి అనుకూలంగా 06.12.2024 తేదీ నాడు ఈ గౌరవనీయ న్యాయస్థానం వారు మధ్యకాలీన నిషేధాజ్ఞ ఉత్తర్వు జారీ చేశారని గమనించగలరు.
దావా దాఖలు చేయబడిన షెడ్యూలు ఆస్తి : రంగారెడ్డి జిల్లా, కందుకూర్ మండలం, కొత్తగూడ గ్రామ పంచాయతీ పరిధిలో కందుకూర్ రెవెన్యూ గ్రామం వద్ద గల 1950.00 చ.అడుగుల ఏసీసీ రూఫింగ్‌తో బిల్టప్ ఏరియా కలిగిన 270 చ.గజాల విస్తీర్ణపు నం. 4-46 గల Amulu Dhaba ఇంటి ఆస్తి మొత్తం.
// న్యాయస్థానం ఉత్తర్వు ప్రకారం //
జుబేర్ అలీ, న్యాయవాది
నివాసం : ఇ.నం. 2-6-5/11/25, మైమూన ఎన్‌క్లేవ్, హ్యాపీ హోమ్స్ కాలనీ, రాజేంద్రనగర్, హైదరాబాద్, తెలంగాణ-500 048. సెల్ నం. : 9848598989

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

మలక్‌పేట: మలక్‌పేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. దిల్‌సుఖ్‌నగర్ ఆటోస్టాండ్‌లో ట్రాఫిక్ ఎస్సై రాము డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. ఆటోలలో పరిమితికి మించి పిల్లలను ఎక్కించరాదని బ్యాగులు ఆటోలకు బయట వేలాడకుండా చూసుకోవాలన్నారు. అతివేగం పనికి రాదని తల్లిదండ్రులు నమ్మకంతో ఆటోలలో పంపిస్తారని, వారిని క్షేమంగా ఇంటికి చేర్చాల్సిన బాధ్యత ఆటోడ్రైవర్లదేనని పేర్కొన్నారు.